చిన్నకోడూరులో ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి శ్రీనిత

చిన్నకోడూరులో వృద్ధురాలిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటున్న శ్రీనిత

అడుగడుగునా ఆత్మీయత

- ఓవైపు ప్రచారం.. మరోవైపు ఆత్మీయ పలకరింపు
- మండలంలో మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత ప్రచారం

చిన్నకోడూరు, నవంబర్ 25 : మండల కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనితకు శనివారం అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారంలో ప్రతిఒక్కరినీ ఆత్మీయంగా పలకరించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి హరీశ్‌రావును గెలిపించాలని ఓటర్లను కోరారు.

హరీశ్‌రావుకు జై కొట్టిన కుల సంఘాలు, అసోసియేషన్లు

సిద్దిపేట : మంత్రి హరీశ్‌రావుకు మద్దతు పత్రం అందజేస్తున్న సిద్దిపేట అంబేద్కర్ మాల సదర్ సంఘం సభ్యులు

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 25 : నియోజకవర్గంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలోని మంత్రి నివాసంలో అంబేద్కర్ మాల సదర్ సంఘం సభ్యులు మద్దతు ప్రకటించి, శనివారం మంత్రికి మద్దతు పత్రాన్ని అందజేశారు. పట్టణానికి చెందిన భారత్‌నగర్, కాళ్లకుంట కాలనీ, ముదిరాజ్ సంఘాల నాయకులు మంత్రిని కలిసి మద్దతు పత్రాలు అందజేశారు. వీరితో పాటు హరీశ్‌రావుకు పలు సంఘాల నాయకులు తమ మద్దతను ప్రకటించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన ఎలక్ట్రికల్ షాపుల యజమానులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతు ప్రకటించి, మద్దతు పత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సుకు అందజేశారు. సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, ఇర్కోడు అనుబంధ గ్రామం హనుమంతునిపల్లెలో శనివారం సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

సిద్దిపేట రూరల్ : హనుమంతునిపల్లెలో ప్రచారం చేస్తున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి

నారాయణరావుపేట: మల్యాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

సిద్దిపేట టౌన్ : 37 వార్డులో ప్రచారం మైనార్టీ నాయకులు

బీఆర్ఎస్‌లో చేరికల జోష్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

KIDNEY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నంగునూరు/సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు, నవంబర్ 25: నంగునూరు మండలంలోని ఖాతా గ్రామ బీజేపీ అధ్యక్షుడు చల్ల చిన్న తిరుపతిరెడ్డితోపాటు నాయకులు కత్తుల మధుసూదన్‌రెడ్డి, దండు బాలయ్య, కొలిపాక రాజశేఖర్ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ నాయకుడు కర్రోళ్ల మహేశ్, పాపగరి కనకయ్య బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేశారు. చిన్నకోడూరు మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీజేపీ ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు కొమ్మురవి బీఆర్ఎస్‌లో చేరారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన మహంకాళి మహేశ్, అంకార్ ప్రవీణ్ యూత్ అధ్యక్షుడు కామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

నంగునూరు : బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

చిన్నకోడూరు : బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

సిద్దిపేట రూరల్ : బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

సీడీ ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

'సేవకుడు-సైనికుడు' సీడీ ఆవిష్కరించిన మంత్రి

నంగునూరు, నవంబర్ 25 : మండలంలోని ఖాతా గ్రామానికి చెందిన కొలకాని సంపత్ మంత్రి హరీశ్‌రావుపై రాసిన 'సేవకుడు-సైనికుడు' ఆడియో సాంగ్‌కు సంబంధించిన సీడీని మంత్రి హరీశ్‌రావు పట్టణంలోని తన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్‌పామ్ రాష్ట్ర వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, బాలయ్య, గణేశ్ పాల్గొన్నారు.

యువకుల పాదయాత్ర

పాదయాత్రను ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట, నవంబర్ 25 : మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ రావాలని పట్టణానికి చెందిన అంతగిరి కిరణ్, నాగరాజు శనివారం సిద్దిపేట మోహిన్‌పురా వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రను మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు ప్రారంభించారు. కార్యక్రమంలో సంతోషిమాత ఆలయ చైర్మన్ మంకాల నవీన్, డైరెక్టర్ సత్యం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించాలి

జాతీయ నాయ సేవా దినోత్సవంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి రఘురామ్

సిద్దిపేట టౌన్, నవంబర్ 25 : దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికర సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ప్రాంగణంలో జాతీయ నాయ సేవా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. దేశ పౌరులందరూ రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలను గుర్తించాలన్నారు. ఆర్టికల్ 14, 20 మూలంగా బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధిలోకి వచ్చాయని జడ్జి మురళీమోహన్ అన్నారు. కార్యక్రమంలో జడ్జి స్వాతిరెడ్డి, చందన, మిలింద్ కాంబ్లే, శ్రావణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

సిద్దిపేట అర్బన్, నవంబర్ 25 : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజనీతిశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించి, అనంతరం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభయజ్యోతి ఫౌండేషన్ సూచనమేరకు ఆర్వో ప్లాంట్ డిస్ట్రిబ్యూటర్ సంతోష్‌రెడ్డి మహిళా డిగ్రీ కళాశాలకు ఆర్వో ప్లాంట్‌ను బహూకరించినట్లు ప్రిన్సిపాల్ సీతారాములు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సువర్ణాదేవి, అధ్యాపకులు కిశోర్, హరిప్రసాద్, జ్యోతి, స్వప్న, ప్రవంతి పాల్గొన్నారు.

సీ-విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 25 : ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సీ-విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు రికార్డు చేసి యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారన్నారు.